## మహా శివరాత్రి శివోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేశ్రీబ అమిలినేని, ఎమ్ ఎస్ రాజు



అనంతపురం, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

అనంతపురం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని నీరు ప్రగతి పార్కులో ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మి ప్రసాద్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి పర్వదినాన 18 వేల మహా శివలింగాలతో మహా రుద్రాభిషేకాన్ని అరుణాచలేశ్వర వేద పండితుల సమక్షంలో జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చెపట్టిన మహా శివుడి దివ్య కళ్యాణం, మహా శివోత్సవానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు గారు మహా శివుడి అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..మహా రుద్రాభిషేకానికి అనంతపురం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదోని పుణ్యక్షేత్రాల్లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



ఆదోని , ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

పాల్గొన్న సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు

ఆదోని నియోజకవర్గంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పుణ్యక్షేత్రాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. వివిధ దేవాలయ కమిటీ సభ్యుల పిలుపు మేరకు శివస్వాముల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రముఖులు పాల్గొన్నారు.సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు శాంత మల్లేశ్వరి దేవాలయం, జమ్మలింగేశ్వర స్వామి దేవాలయం, చందమామేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివరాత్రి శుభవేళ స్వామివారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

పాల్గొన్న ప్రముఖులు:

మున్సిపల్ కమిషనర్, ఆదోని టౌన్ ప్రెసిడెంట్ బి. తిమ్మప్ప, మండల సెక్రటరీ రంగన్న, కృష్ణారెడ్డి, వెంకటప్ప చౌదరి తదితర నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాజీ జయంతికి ముఖ్య అతిథిగా చికోటి ప్రవీణ్



ఆదోని, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలో ఫిబ్రవరి 19న నిర్వహించనున్న శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హిందూ ధర్మ రక్ష ఫౌండర్, భాగ్యనగర్‌కు చెందిన చికోటి ప్రవీణ్ హాజరుకానున్నట్లు ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు.

ఈ మేరకు ఈరోజు ఆదోని పట్టణంలోని శ్రీ అంబా భవాని దేవాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో శివాజీ జయంతి ఉత్సవ సమితి అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఉదయం 9 గంటలకు శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన, 10 గంటలకు కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, సాయంత్రం 4 గంటల నుంచి మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు, 6 గంటలకు శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.గుంతకల్‌కు చెందిన హిందుత్వవాది మంజుల వెంకటేష్ మాట్లాడుతూ, ఆదోనిలోని యు-వకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఆదూరి విజయ్ కృష్ణ, సాయి ప్రసాద్, అంజయ్ కుమార్, శివ, శ్రీకాంత్, రాజు, వినయ్, కాశి, రవి, చంద్ర తదితరులు పాల్గొన్నారు

## సేవాగడ్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి



గుత్తి , ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

ఉత్సవాలు వైభవంగా --- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి పాల్గొనం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వై సేవాగడ్‌లో నిర్వహించిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలలో పాల్గొని మహారాజ్ ఆలయంలో దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో భాగమయ్యారు. అనంతరం మహాభోగ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా బంజారా సమాజానికి ఆధ్యాత్మిక కేంద్రంగా పేరొందిన సేవాగడ్ పుణ్యక్షేత్రంలో ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.

సేవాగడ్‌ను సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మస్థలంగా గుర్తించి, అఖిల భారత బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో 2001 సంవత్సరం నుంచి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. పూజారి రంజిత్ నాయక్ కృషితో 46 ఎకరాల భూమి సేకరించి ట్రస్టు పేరిట నమోదు చేయడంతో సేవాగడ్ అభివృద్ధికి బలమైన పునాది పడింది. అనంతరం ట్రస్టు అధ్యక్షుడు కొర్రా జగన్నాథ రావు నాయకత్వంలో ఆలయాలు, యాత్రికుల వసతిగృహాలు, కల్యాణ మండపం, గెస్ట్ హౌస్, డార్మిటరీ వంటి మౌలిక సదుపా-యాలు నిర్మించబడి నేడు సేవాగడ్ ప్రముఖ బంజారా పుణ్యక్షేత్రంగా రూపుదిద్దుకుంది.

సుమారు 40 ఎకరాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతూ, లక్ష దీపాలంకరణ వంటి విశిష్ట కార్యక్రమాలతో సేవాగడ్ వైభవం మరింత విస్తరించింది. ప్రభుత్వ సహాయం పరిమితంగానే ఉన్నప్పటికీ, బంజారా సమాజం మరియు దాతల సహకారంతో ఈ క్షేత్రం అభివృద్ధి చెందుతోంది. సేవాగడ్ దేశవ్యాప్తంగా ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత ఎదగాలని ఆకాంక్ష వ్యక్తమైంది.

ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు కొనుకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్, గుత్తి--గుంతకల్--పామిడి ప్రాంతాల బీజేపీ నాయకులు, బీజేపీ వనగంది విజయలక్ష్మి (భారత ప్రభుత్వం ఎఫ్‌సీఐ రాష్ట్ర డైరెక్టర్, విజిలెన్స్ కమిటీ సభ్యురాలు) పాల్గొన్నారు

## ఆదోని నియోజకవర్గం ప్రచార అధ్యక్షుడు పరిగెల నారాయణ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ దేవాలయ దర్శనం



ఆదోని, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

ఆదోని నియోజకవర్గం ప్రచార అధ్యక్షుడు పరిగెల నారాయణ పరిగెల భరత్ తన కుమారుడితో కలిసి స్థానిక వీరభద్ర స్వామి దేవాలయం సమీపంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర సౌభాగ్యం కోసం ప్రత్యేకంగా ప్రా-ర్థనలు చేసినట్లు తెలిపారు. కుటుంబ సమేతంగా ఆలయ ఆచారాలను పాటిస్తూ మొక్కులు పెట్టారు.ఈ దర్శన కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులతో ముచ్చటిస్తూ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు






## ఆదోని పశ్చిమ ప్రాంత అభివృద్ధి కోసం 92వ రిలే నిరాహార దీక్షకు మహిళల ఐక్య మద్దతు



ఆదోని , ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

ఈరోజు ప్రకాష్ నగర్, భాస్కర్ రెడ్డి నగర్, కలుబావికి చెందిన పగడాల వారి ఆడపడుచులు 92వ రిలే నిరాహార దీక్షలో పాల్గొని ఆదోని జాయింట్ యాక్షన్ కమిటీకి సంఘీభావం తెలిపారు. దీక్షలో పాల్గొన్న మహిళలు --- పగడాల జయమ్మ, పగడాల జానకమ్మ, పగడాల పార్వతి, మురువిణి లక్ష్మి, కాత్రికి మల్లేశ్వరి, చీగిళి దేవక్కమ్మ, పగడాల శారదమ్మ, పగడాల లక్ష్మి, బెస్త లక్ష్మి --- ఐక్యంగా కూర్చొని ప్రాంత అభివృద్ధి కోసం తమ మద్దతు ప్రకటించారు.ఆదోని పశ్చిమ ప్రాంతంలోని ఐదు నియోజకవర్గాలు --- మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు, ఆదోని --- తీవ్ర వెనుకబాటుతనంతో బాధపడుతున్నాయని, ప్రతి సంవత్సరం సుమారు నాలుగు లక్షల మంది వలస వెళ్లి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వలసలు, కరువు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రవాణా సౌకర్యాల అభివృద్ధి కోసం కర్నూలు, కోడుమూరు నుండి ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు మీదుగా బళ్లారి వరకు ప్రత్యేక రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. వేదవతి నుంచి మొలగవెల్లి సమీపంలో ఎనిమిది టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించి ప్రతి ఎకరాకు సాగు, త్రాగునీరు అందించాలని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కర్నూలు పశ్చిమ ప్రాంత ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని విమర్శించారు. వేదవతి, నగరుడోన, గురు రాఘవేంద్ర, పులికనుమ, రాజోలిబండ కుడి కాలువ, మెళగనూరు వరద కాలువ, గుండ్రేవుల, తుంగభద్ర అనుసంధాన ఎత్తిపోతల పథకాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశా-రు.ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి సాగునీరు పుష్కలంగా ఉందని పేర్కొన్న నేపథ్యంలో గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి ఎమ్మిగనూరుకు కేటాయించిన ఆయకట్టు వివరాలు వెల్లడించాలని కోరారు. అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని చెప్పిన టి.జీ. భరత్ ఓర్వకల్లుకు ఇచ్చిన నిధులను కర్నూలు పశ్చిమ ప్రాంతానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఇదే హామీ ఇచ్చారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 77 ఏళ్లైనా పూర్తికాని ప్రాజెక్టులను తక్షణం పూర్తి చేసి ఆదోని పశ్చిమ ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఉద్యమ అభివందనాలతో
పగడాల జయమ్మ
ఆడజన రాజ్య అధికార సమైఖ్య
కర్నూలు జిల్లా కన్వీనర్

## మొదటి రోడ్డు శివాలయంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు అనంతపురం ఒకటావా రోడ్ నందు శివాలయం నందు మహా శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాల వేళ ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాల సమర్పణ

ఆలయంలో వైభవంగా సాగుతున్న శివరాత్రి వేడుకలు

స్వామి వారికి కళ్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు

ఆలయ మర్యాదలతో దగ్గుపాటి దంపతులకు స్వాగతం

పట్టువస్త్రాల సమర్పించిన అనంతరం ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

కూటమి ప్రభుత్వంలో ఆలయాలు కొత్త శోభ సంతరించుకున్నాయి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

ఏ క్షేత్రంలో చూసినా గతం కంటే ఎక్కువగా భక్తులు తరలివస్తున్నారు

శ్రీశైలం, శ్రీకాలహస్తితో పాటు అన్ని క్షేత్రాల్లో శివరాత్రి వేడుకలు వైభవంగా సాగుతున్నాయి

ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, మంత్రి నారా లోకేష్ గారు పర్యవేక్షిస్తున్నారు

ఆలయాలకు, ఆధ్యాత్మిక క్షేత్రాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది

102ఏళ్ల చరిత్ర కల్గిన కాశీ విశ్వేశ్వర దేవాలయ పునరుద్ధరణకు రూ. 4. 50కోట్లు విడుదల చేశా-రు

అందులో 20శాతం దాతలు ఇస్తే.. రూ. 3. 60కోట్లు ప్రభుత్వం ఇస్తుంది

ఇప్పటికే రూ. 60లక్షల వరకు దాతలు ఇచ్చారు

త్వరలోనే ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేస్తాం

నగరంలో ఒక అద్భుతమైన ఆలయాన్ని భక్తులు చూడబోతున్నారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లితెలిపారు

## మైనార్టీల సంక్షేమానికి రూ.6090 కోట్ల భారీ కేటాయింపు



ఆదోని, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ 2026--2027 వార్షిక బడ్జెట్‌లో మైనార్టీల సంక్షేమానికి రూ. 6090 కోట్ల భారీ నిధులు కేటాయించడంతో రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. గత ఏడాది కంటే రూ. 656 కోట్లు అధికంగా కేటాయించడం ద్వారా మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టమైంది. మైనార్టీ సబ్ ప్లాన్ అమలు ద్వారా మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం వెల్లడించింది.

ఆదోనిలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిడిపి ఏపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గడ్డ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, ఈ బడ్జెట్ మైనార్టీల అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మైనార్టీ సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రికి మైనార్టీ వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

2025--2026 బడ్జెట్‌లో రూ. 5434 కోట్లు కేటాయించగా, ఈసారి అదనంగా రూ. 656 కోట్లు పెంచి మొత్తం రూ. 6090 కోట్లు కేటాయించారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మైనార్టీ సబ్ ప్లాన్‌కు రూ. 3133 కోట్లు కేటాయించడంతో ఇతర శాఖల ద్వారా కూడా మైనార్టీలు లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు.

బడ్జెట్‌లో భాగంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం కింద రూ. 300 కోట్లు, ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి కోసం రూ. 183. 98 కోట్లు, క్రిస్టియన్ మైనార్టీలకు రూ. 21. 20 కోట్లు కేటాయించారు. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల నిర్మాణానికి రూ. 20 కోట్లు, హజ్ యాత్రికులకు ఆర్థిక సహాయం మరియు హజ్ నిర్వహణ ఖర్చులకు రూ. 6. 97 కోట్లు కేటాయించారు. పోటీ పరీక్షలకు కోచింగ్ కోసం సీడీఎంకు రూ. 3. 97 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ. 7. 83 కోట్లు, ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణానికి రూ. 2. 85 కోట్లు, ఇమాములు మరియు మౌజన్ల గౌరవ వేతనాల కోసం రూ. 90 కోట్లు కేటాయించారు.

ఇతర శాఖల ద్వారా కూడా మైనార్టీలకు లబ్ధి చేకూరేలా సబ్ ప్లాన్‌లో వ్యవసాయం, విద్య, ఎనర్జీ, గృహ నిర్మాణం, పౌర సరఫరాలు, మత్స్య, ఉద్యాన, గ్రామీణాభివృద్ధి వంటి శాఖలకు నిధులు కేటాయించారు. మొత్తంగా మైనార్టీ సంక్షేమానికి రూ. 2957 కోట్లు, సబ్ ప్లాన్ ద్వారా రూ. 3133 కోట్లు కలిపి రూ. 6090 కోట్లతో వార్షిక ప్రణాళిక అమలు చేయనున్నట్లు తెలిపారు.

మైనార్టీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం పట్ల రాష్ట్రంలోని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని గడ్డ ఫక్రుద్దీన్ పేర్కొన్నారు

## నారాయణ పాఠశాలలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా



ఆదోని, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

స్థానిక నారాయణ పాఠశాలలో ఈరోజు మహా శివరాత్రి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ాా+వీ రమేష్ కుమార్ అధ్యక్షతన, ప్రిన్సిపాల్ లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిలో భక్తి భావాన్ని నింపాయి.

ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ మహా శివరాత్రి పరమశివునికి అత్యంత ప్రీతికరమైన పవిత్ర రాత్రి అని, ఇది చీకటిపై వెలుగుకు --- అజ్ఞానంపై జ్ఞానానికి ప్రతీక అని తెలిపారు. ఈ రోజు ఉపవాసం, జాగరణ, శివలింగాభిషేకం బిల్వపత్రాలతో చేయడం వల్ల పాపాలు నశించి శివానుగ్రహం, ఆత్మశాంతి లభిస్తాయని విశ్వాసం ఉందన్నారు. శివనామస్మరణతో భక్తిశ్రద్ధలతో శివయ్యను ఆరాధించడం ద్వారా మనసు ధర్మమార్గంలో నిలిచి, సద్గుణాలు పెంపొందుతాయని వివరించారు.

కార్యక్రమానికి హై స్కూల్ జీజ శ్రీహరి రెడ్డి, ఈ చాంప్స్ కోఆర్డినేటర్ ప్రియాంక, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ జయిబా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ శివరాత్రి అంటే "శివుని రాత్రి" అని అర్థం అని, శివతత్వం మహాశ-హన్యం, అనంతత్వం, విశ్వ చైతన్యానికి ప్రతిరూపమని చెప్పారు. మాఘ బహుళ చతుర్దశి నాడు సూర్యోదయానికి ముందు శివుడు లింగరూపంలో ఆవిర్భవించిన రోజుగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటారని వివరించారు.

శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ ఈ పవిత్ర దినం శివుని ఆశీస్సులతో మన జీవితాల్లో కొత్త ఆరంభాలకు, ఆత్మబలానికి, మానసిక ప్రశాంతతకు మార్గదర్శకం కావాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు శివతాండవ నృత్యం, భక్తి గీతాలు, శివనామ స్మరణతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శివలింగానికి పాలు, తేనె, బిల్వదళాలతో అభిషేకం చేసి, దీపారాధన చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి "ఓం నమః శివాయ" నామస్మరణతో ఆలయ వాతావరణాన్ని తలపించేలా భక్తి పారవశ్యాన్ని సృష్టించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను జయప్రదం చేశారు. మహా శివరాత్రి సందేశాలను ఆచరణలో పెట్టాలని, సత్యం--ధర్మం మార్గంలో నడవాలని పిలుపునిస్తూ కార్యక్రమం ముగిసింది

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవిందేనే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com